**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ.22-07-2017.**

# రాత్రి సమయాల్లో తాళం వేసి ఉన్న ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడే ఇద్దరు అంతరాష్ట్ర నేరస్థులు అరెస్ట్

***సుమారు 15 లక్షల విలువ చేసే చోరీ సొత్తు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.22.07.2017న సిసిఎస్ పోలీసులు వివిధ ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేసి తనిఖీలను నిర్వహించే క్రమంలో గవర్నర్‌పేట రాజగోపాలాచారి వీధిలో తచ్చాడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

ఈ నేపథ్యంలో అదుపులోకి తీసుకున్న ఇద్దరు వ్యక్తులు పాత నేరస్థులైన పశ్చిమగోదావరి జిల్లా, భీమవరంకు చెందిన వెంపల చంటి (27) మరియు హైదరాబాదుకు నేరేడుమెట్‌కు చెందిన కోసూరి శ్రీనివాసరావు (50) కలసి పగటిపూట తాళాలు వేసి ఉన్న ఇళ్ళను గమనించి, రాత్రిపూట తాళాలు పగులగొట్టడం లేదా కిటికీ సందుల్లో నుండి వెనుకవైపు తలుపు గడియను కర్రతో తొలగించి దొంగతనాలకు పాల్పడినట్లు తేలింది. వీరిలో చంటి 2008 నుండి పలు దొంగతనాలు చేస్తున్నాడు. ఇతనిపై గతంలో పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లా, ప్రకాశం, గుంటూరు జిల్లా, హైదరాబాదు మరియు విజయవాడ నగరంలో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్ళినాడు. మరియు మరో నేరస్థుడు శ్రీనివాసరావు 2011 నుండి పలు దొంగతనాలు చేస్తునాడు. ఇతనిపై గతంలో హైదరాబాదు, రంగారెడ్డి జిల్లా, మహబూబ్‌నగర్ జిల్లా, కడప, గుంటూరు, కృష్ణా మరియు ఖమ్మం జిల్లాలలో పలు దొంగతనాలు చేసి జైలుకువెళ్ళినాడు. వీరు చివరిసారిగా 2017 మార్చి నెల చివరిలో చర్లపల్లి జైలునుండి విడుదలైనారు. వీరికి చర్లపల్లి జైలులో పరిచయం ఏర్పర్చుకుని స్నేహితులుగా మారారు.

వీరు ఇద్దరు జైలు నుండి విడుదలైన తరువాత వారి చెడు వ్యసనాలకు మరియు జల్సాల కోసం పాత పద్ధతిలోనే దొంగతనాలు చేయాలనుకున్నారు. వీరు ఏప్రియల్ నెల నుండి గుంటూరు జిల్లాలోని పట్టాభిపురం-2, చిలకలూరిపేట-2, ప్రకాశం జిల్లా ఒంగోలులో -3, పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో-1, హైదరాబాదులో -1 మొటారు సైకిల్‌ను మరియు విజయవాడ నగరంలోని మాచవరం పరిధిలో -2, కృష్ణలంక పరిధిలో -1, భవానిపురం పరిధిలో -1, టూటౌన్ పరిధిలో -3, తోట్లవల్లూరు -1 మరియు ఉయ్యూరు టౌన్ పరిధిలో -1 ఇంటి దొంగతనాలను చేసినారు. వీరు ఇద్దరు కలిసి గత నాలుగు నెలల కాలంలో వివిధ జిల్లాలో మొత్తం 16 ఇంటి దొంగతనాలు మరియు 2 మోటారు సైకిళ్ళు దొంగతనాలు మొత్తం 18 దొంగతనాల చేశారు.

ఈ క్రమంలో వీరు ఇద్దరు కలిసి వారి జల్సాల కోసం దొంగిలించిన వస్తువులలోని బంగారం మరియు వెండిని అమ్ముకొనుటకు ఈ రోజు అనగా ది. 22.07.2017న విజయవాడ గవర్నర్‌పేట రాజగోపాలాచారి వీధిలో తిరుగుతున్న సమయంలో సి.సి.యస్ పోలీసులు అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి సుమారు రూ.15 లక్షల విలువైన (446 గ్రాముల బంగారం,2.5 కేజిల వెండి వస్తువులు మరియు ఒక హోండా యాక్టివా) చోరీసొత్తును స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

-- xx --